

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



ఆదివారం, 16 ఫిబ్రవరి 2025

# ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల భారీ విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్

శతఘ్ని న్యూస్:విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహించిన భారీ మ్యూజికల్ నైట్ కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల భారీ విరాళం ప్రకటించారు. ఈవెంట్ లో ఆయన ప్రసంగించారు.
“ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు టికెట్ కొనాలని నా సిబ్బందికి చెప్పాను. ఈ విషయం తెలిసి నారా భువనేశ్వరి గారు... టికెట్ ఎందుకండీ... మీరు కార్యక్రమానికి రండి చాలు అన్నారు. కానీ నాకు టికెట్ కొనకుండా రావడం గిల్టీగా అనిపిస్తోంది. అందుకే నా వంతుగా తలసేమియా బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల విరాళం ప్రకటిస్తున్నాను.







నా దగ్గరికి కూడా కొందరు బాధితులు వస్తుంటారు. అలాంటి వారికి సాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారి కార్యాలయానికి లేఖ రాస్తే ఆయన స్పందన అద్భుతంగా ఉంటుంది. ఎంత సేపూ పనేనా... సహాయంలోనూ వినోదం పొందవచ్చని ఈ మ్యూజికల్ నైట్ ద్వారా నిరూపించారు. ఈ కార్యక్రమానికి సంగీతం అందిస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ తమన్ కు అభినందనలు.
ఇక, నారా భువనేశ్వరి గారంటే నాకు అమితమైన గౌరవం. ఆమె ఎంత దృఢసంకల్పం ఉన్న వ్యక్తో నాకు తెలుసు. కష్టనష్టాల్లో ఆమె వెనుకంజ వేయకుండా నిలిచిన తీరు స్ఫూర్తిదాయకం. బాలకృష్ణ గారి గురించి చెప్పాలంటే... ఆయనను ఎప్పుడు కలిసినా సర్ అని పిలవాలనిపిస్తుంది. కానీ ఆయన మాత్రం బాలయ్య అని పిలువు అంటుంటారు.
బాలకృష్ణ గారి వ్యక్తిత్వం చాలా ప్రత్యేకం... ఆయన ఎవరినీ లెక్క చేసే మనిషి కాదు. తాను అనుకున్న దానిపై గట్టిగా నిలబడతారు. తన నటనతో తరతరాలుగా ప్రేక్షకులను అలరిస్తున్నారు. అటు సినిమాలు, ఇటు సేవలు... అందుకే ఆయనకు కేంద్రం పద్మభూషణ్ ప్రకటించింది” అని పవన్ కల్యాణ్ వివరించారు.

# అరుల్మిగు సోలైమలై మురుగన్ సేవలో శ్రీ పవన్ కళ్యాణ్



**పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ అధికారులు**

**క్షేత్ర విశిష్టతను వివరించిన అర్చకులు**

శతఘ్ని న్యూస్: షష్ట షణ్ముఖ క్షేత్ర యాత్రలో భాగంగా శనివారం ఉదయం తమిళనాడు రాష్ట్రం మధురై జిల్లాలో అళగర్ కొండల్లో కొలువైన పలముదిర్చోలై అరుల్మిగు సోలైమలై మురుగన్ ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి పూలమాలలు, శాలువాతో సత్కరించి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయానికి అనుగుణంగా మురుగన్ కు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం క్షేత్ర విశిష్టతను ఆలయ అర్చకులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వివరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయంలో జరుగుతున్న స్కంద షష్టి కవచం, తిరుప్పుకల్ పారాయణంలో ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి వెంట ఆయన తనయుడు శ్రీ అకీరా నందన్, టీటీడీ బోర్డు సభ్యుడు శ్రీ ఆనంద్ సాయి ఉన్నారు.

* తిరుత్తణి దర్శనంతో యాత్ర పూర్తి

మురుగన్ దర్శనం అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆలయ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. షష్ట షణ్ముఖ యాత్రలో భాగంగా ఇప్పటివరకు అయిదు సుబ్రహ్మణ్య స్వామి వారి దేవాలయాల దర్శనం పూర్తయిందని, సాయంత్రం తిరుత్తణిలోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి క్షేత్ర సందర్శనతో షణ్ముఖ యాత్ర పూర్తవుతుందని చెప్పారు.

* పారిశుధ్య కార్మికులతో కాసేపు...

మురుగన్ దర్శనం అనంతరం బయలుదేరిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆలయ పారిశుధ్య కార్మికులను చూసి తన కాన్వాయ్ ను ఆపి వారితో కాసేపు ముచ్చటించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారితో సెల్ఫీలు దిగి ఆర్థిక సాయం అందించారు.

# తిరుత్తణి శ్రీ అరుల్మిగు మురుగన్ సేవలో పవన్ కళ్యాణ్

* శ్రీ వల్లీదేవసేన సమేతుడైన శ్రీ మురుగన్ స్వామికి ప్రత్యేక పూజలు
* షష్ట షణ్ముఖ క్షేత్ర దర్శనం ఆనందాన్నిచ్చింది
* ప్రజలందరికీ శ్రీ సుబ్రహ్మణ్యుడు సుఖశాంతులు కలిగించాలని ఆకాంక్షించిన పవన్ కళ్యాణ్
* షష్ట షణ్ముఖ క్షేత్ర యాత్ర పరిపూర్ణం



శతఘ్ని న్యూస్: తమిళనాడులోని తిరుత్తణిలో కొలువైన శ్రీ వల్లీదేవసేన సమేతుడైన శ్రీ మురుగన్ స్వామిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు దర్శించుకున్నారు. శనివారం మధ్యాహ్నం షష్ట షణ్ముఖ క్షేత్ర యాత్రలో భాగంగా తిరుత్తణి చేరుకున్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఆలయ పండితులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. వినాయకుడి దర్శనానంతరం సుబ్రహ్మణ్యుని దర్శించుకున్నారు. తిరుత్తణిలో మాత్రమే ఆరు ముఖాలతో కూడిన మూర్తి దర్శనమిస్తారు. అనంతరం గర్భాలయంలో బంగారు కవచం, బిల్వపత్రమాలాధరుడు అయిన శ్రీ అర్ముగం మురుగన్ స్వామికి పూజలు నిర్వహించారు. శ్రీ సుబ్రహ్మణ్య విశిష్ట మంత్రోచ్ఛరణలతో అర్చకస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి, పంచహారతులు ఇచ్చారు. అనంతరం స్వామికి కుడి వైపున కొలువైన శ్రీ వల్లీ అమ్మవారిని, ఎడమ వైపు వెలసిన శ్రీ దేవసేన అమ్మవార్లను, ఆలయంలో ఉత్తరాన్న ఉన్న శ్రీ దుర్గాదేవిని, శ్రీ పవన్ కళ్యాణ్ గారు దర్శించుకున్నారు. ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజల అనంతరం, ఆలయ మంటపంలో అర్చకస్వాములు వేదాశీర్వచనాలు, స్వామివారి చందన ప్రసాదం అందజేశారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారిని ఆలయ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీమతి చిత్ర సత్కరించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారితోపాటు ఆయన తనయుడు శ్రీ అకీరా నందన్, టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ ఆనంద్ సాయి, తిరుపతి శాసనసభ్యులు శ్రీ ఆరణి శ్రీనివాసులు తిరుత్తణి శ్రీ మురుగన్ ను దర్శించుకున్నారు.శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆరు క్షేత్రాల దర్శనం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, కుమార స్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆకాంక్షించారు. తిరుత్తణి దర్శనంతో శ్రీ పవన్ కళ్యాణ్ గారి షష్ట షణ్ముఖ క్షేత్ర యాత్ర పరిపూర్ణమయ్యింది.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 16 ఫిబ్రవరి 2025




## వైసీపీ మాజీ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు కొట్టిడి మధు జనసేనలో చేరిక



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం, శ్రీకాళహస్తి పట్టణ వైసీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు కొట్టిడి మధు శనివారం జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేన పార్టీలో నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా సమక్షంలో చేరారు. కొట్టిడి మధుకి వినుత కోటా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ కాంగ్రెస్ పార్టీ, తరువాత వైసీపీలో ఉంటూ 6 సంవత్సరాలు వైసీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడిగా పనిచేసి రాజకీయ అనుభవం కలిగిన కొట్టిడి మధు పార్టీలో చేరడం సంతోషంగా ఉందని వినుత వ్యక్తం చేశారు. ఆయన చేరికతో శ్రీకాళహస్తి పట్టణంలో పార్టీ మరింత బలపడేందుకు దోహద పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కొట్టిడి మధు మాట్లాడుతూ వైసీపీ విధానాలు నచ్చక ఇటీవలే వైసీపీకి రాజీనామా చేశానని, జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఆయన ప్రజలకు చేస్తున్న నిస్వార్ధ సేవను చూసి జనసేన పార్టీలో చేరానని, పార్టీ బలోపేతం కొరకు అహర్నిశలు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తోట గణేష్, కావలి శివకుమార్, పేట చంద్రశేఖర్, రాజ్యలక్ష్మి, లక్ష్మి, కవిత, సురేష్, వెంకట రమణ, దుమ్ము రాయల్, దినేష్ తదితరుల పాల్గొన్నారు.

## చిత్రాడ గ్రామంలో ఎమ్మెల్సీ ఎలక్షన్ క్యాంపెయినింగ్

శతఘ్ని న్యూస్: పిఠాపురం మండలం, చిత్రాడ గ్రామంలో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎలక్షన్ క్యాంపెయినింగ్ భాగంగా పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి (1) ప్రాధాన్యత ను ఇచ్చి ఎన్.డి.ఏ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టభద్రుల ఓటర్ల అందరి ఇంటికి వెళ్లి ప్రసారం చేసిన ఎన్.డి.ఏ కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ఎన్.డి.ఏ కూటమి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



శతఘ్ని న్యూస్: దీక్షలో భాగంగా.. శనివారం తిరుత్తణి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారిని దర్శించుకొనుటకు తిరుత్తణి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, నగర అధ్యక్షులు రాజారెడ్డి, బాబ్జీ తదితరులు ఘన స్వాగతం పలకడం జరిగింది.

## జనసేన పార్టీకి లక్ష రూపాయల డొనేట్ చేసిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలంలోని కర్తనపర్తి గ్రామ పంచాయితీ జనసైనికుడు మురళీ జనసేన పార్టీ అభివృద్ధి కోసం, పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు మరింత ముందుకు తీసుకువెళ్ళాలి అని గ్రామ స్థాయి నుంచి దేశస్థాయిలో పార్టీ ముందుకు వెళ్ళాలి అని ఆకాంక్షిస్తూ రూపాయలు 1,00,000/- పార్టీకి డొనేట్ చేశారు.



అందరి అభివృద్ధి కోసం సామాజిక సమతుల్యం కోసం పోరాడే జనసేన పార్టీకి
సహకరించినందుకు మీకు ధన్యవాదములు

Name
VEPAMANI MURALI
Amount
Rs.1,00,000.00/-
Transaction Date
10 Feb 2025
Transaction ID
JSP166307016775

GO TO JANASENA HOME PAGE



## రైతు బజార్ లో సదుపాయాల కల్పన చేయాలి




శతఘ్ని న్యూస్: దళారుల నుండి విముక్తి పొంది ప్రజాదారణ పొందుతున్న అమలాపురం రైతు బజార్ లో సదుపాయాల కొరత కనిపిస్తోంది. రైతు బజార్ కి వెళ్ళేందుకు సరియైన రోడ్డు మార్గం లేకపోవడం రైతు బజార్ ఎదురుగా ఉన్న చిన్నపాటి డివైడర్ను పెద్దదిగా చేసి మోటార్ సైకిల్లు రైతు బజార్లోకి వెళ్లే విధంగా జీబ్రా లైన్లు వేయడం అంతేకాకుండా రోడ్డుకు ఇరువైపులా కూడా రైతు బజారుకు దగ్గర్లో స్పీడ్ బ్రేకర్లు వేసి స్పీడును నియంత్రించి రైతు బజార్లోకి దారి సుగమం చేయాలని గడియార స్తంభం సెంటర్ నుంచి రైతు బజారుకు వెళ్లేవారు ఆర్టీసీ బస్టాండ్ దాటిన తర్వాత రైతు బజార్ వద్ద డివైడర్ లేక చాలా దూరం వెళ్లాలని కాంప్లెక్స్ వద్ద నుంచి వ్యతిరేక మార్గంలో దగ్గర్లో ఉన్న రైతు బజార్లోకి వెళ్లాలని ప్రయత్నించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న కారణముగా డివైడర్ను వెడల్పు చేయవలసిన అవసరం ఉంది అంతేకాకుండా రాత్రి సమయాల్లో రైతు బజార్ లో గల రోడ్డు మార్గం చీకటమయం కావడంతో మహిళా వినియోగదారులు ఇబ్బందులు పడడం వంటి లోపాలు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నాయి. అందువల్ల అధికారులు స్పందించి సరైన రోడ్డు మార్గం నిర్మించి, రాత్రి సమయాల్లో ఇబ్బందులు పడకుండా లైట్లు ఏర్పాటు చేయటం వంటి పనులను సత్వరమే చేయాలని వినియోగదారులు కోరుతున్నారు. ఈ విషయంలో స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు, ఆర్డీవో మాధవి చొరవ తీసుకుని ప్రజలకు సౌకర్యం కలిగే విధంగా ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు వాపోతున్నారు.

## శ్రీ కోదండపాణి 25 వ వార్షికోత్సవం



శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, పొదిలి మండలంలో, శ్రీ కోదండపాణి 25 వ వార్షికోత్సవం సందర్భంగా బ్రహ్మోత్సవాల చివరి రోజైన శనివారం సామాజిక కార్యక్రమాల దార్శనికులు, పొదిలి మండల జనసేన పార్టీ నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎక్స్ ఎంపిపి అయిన తన ధర్మపత్ని విజయగౌరీ, దేవస్థానం కమిటి సభ్యులు శనగపల్లి నాగేశ్వరరావు ధర్మపత్ని మల్లీశ్వరిల చేతుల మీదగా పట్టు వస్త్రాలతో స్వామివారిని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసైనికులు, వీర మహిళలు, పొదిలి మండల భక్త జనులందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా విజయవంతం చేశారు.

## అడ్డతీగలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి విజయభాస్కర్ ఆదేశాల మేరకు కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులైన పేరాబత్తుల రాజశేఖరంకి ఓటు వేయాలని అడ్డతీగలలో శనివారం ప్రచారం చేయడం జరిగింది. 27వ తారీకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖరం ఒకటో ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త బూర్లే హరిబాబు, తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్, ఎం.సత్తిబాబు, కేసనకుర్తి ఆనందరావు, వీరారెడ్డి బి.సత్తిబాబు, అడ్డతీగల మండలం జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, పొడుగు సాయి, వెంకటేష్, అప్పాజీ, సత్యనారాయణ, మణికంఠ పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 16 ఫిబ్రవరి 2025




## దొంగ నోట్ల చలామణి ముఠా గుట్టు రట్టు..!

శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి జిల్లా పోలీసులు దొంగ నోట్ల చలామణి ముఠా గుట్టు రట్టు చేసారు. మొత్తం నకిలీ కరెన్సీ రూ. 1,06,58,000/- (ఒక కోటి ఆరు లక్షల యాభై ఎనిమిది వేల రూపాయలు) సీజ్ చేసి, ఐదుగురు ముద్దాయిలు చిట్టూరి హరిబాబు, శీలం కేదారేశ్వర పరిపూర్ణ శ్రీనివాస్, చీకట్ల ఏడుకొండలు, ధోనేపూడి మధు, కర్రి మణికుమార్ లను అరెస్టు చేసి వారిని రిమాండ్ కు పంపడం జరిగింది. ఈ కేసును అన్ని కోణాలలో దర్యాప్తు చేసి, చాకచక్యంగా త్వరితగతిన చేదించిన అనపర్తి సి.ఐ వి.ఎల్.వి.కె సుమంత్, బిక్కవోలు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ వి.రవి చంద్ర కుమార్, అనపర్తి పోలీస్ స్టేషన్ సబ్-ఇనస్పెక్టర్ వి.శ్రీను, రంగంపేట పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ టి.కృష్ణ సాయి, సిబ్బంది అయిన ఏ.వి.సత్య ప్రసాద్, పి.రఘు, కానిస్టేబుల్ లు అయిన ఎం.వీరబాబు, కె.తిరుమల యాదవ్, వి.త్రిమూర్తులు, వి.శివ, వి.రవి కుమార్, వి.వర ప్రసాద్ లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.



## బాలాజీ గోదావరి స్పెషల్ కాజు బిర్యాని హోటల్ ని ప్రారంభించిన ముమ్మారెడ్డి ప్రేమకుమార్

శతఘ్ని న్యూస్: కూకట్‌పల్లి, జగద్గిరిగుట్ట రోడ్డు హుడా పార్క్ ప్రక్కన గల శ్రీ బాలాజీ గోదావరి స్పెషల్ కాజు బిర్యానీ (వెజ్ అండ్ నాన్ వెజ్ ) హోటల్ యజమాని మేడాసం రాజు ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి హోటల్ ప్రారంభించారు. అనంతరం రాజు ప్రేమ కుమార్ ని శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధి కల్పించుకొని, మరికొందరికి ఉపాధి కల్పించిన మేడాలం రాజుని అభినందించారు. ఈ హోటల్ ప్రారంభోత్సవంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, ఎన్. నాగేంద్రబాబు, డి.నాగేశ్వరరావు, తిలక్, పోలెబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వేణుగోపాల్ రెడ్డిచే కొనసాగుతున్న విరాళాల పరంపర

శతఘ్ని న్యూస్: పుంగనూరు, జనసేన నియోజకవర్గ నాయకుడు ఎన్వీఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.వేణుగోపాల్ రెడ్డి పలు ఆలయాలకు విరాళాలు అందజేశారు. చదళ్ల పంచాయతీ గొల్లపల్లిలో వెలసిన శ్రీ భండన స్వామి సమేత అక్కదేవతల ఆలయానికి రూ. లక్ష విరాళంగా అందజేశారు. ఇదే క్రమంలో బండ్లపల్లి లోని శ్రీ బోయకొండ గంగమ్మ విగ్రహం కోసం ఆలయ కమిటీ వారికి రూ.35 వేలు విరాళంగా అందజేశారు. హైందవ సాంప్రదాయ తరతరాల ఆస్తిగా సాగుతున్న ఆలయాల పరిరక్షణకు ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శివకుమార్ రెడ్డి, నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ చిన్నారాయల్, నరేంద్ర రెడ్డి, నారాయణరెడ్డి, రూరల్ అద్యక్షులు విరూపాక్ష, పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్, చైతన్య రాయల్ మరియు ఎన్విఆర్ ట్రస్ట్ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ నెల్లూరు – స్వచ్ఛ దివస్




శతఘ్ని న్యూస్: నెల్లూరు, మన ఇంటి తో పాటు పరిసరాల ప్రాంతాలను కూడా శుభ్రంగా ఉంచుకోవడం వలన రోగాల బారిన పడకుండా ఉంటామని 10వ డివిజన్ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ ఆదేశాల మేరకు శనివారం ఉదయం 10వ డివిజన్లో స్వచ్ఛ నెల్లూరు-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శ్రీనివాస ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వచ్ఛతపై ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పదోవ డివిజన్ లోని ప్రజలకు పరిసర ప్రాంతాల పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్", "పరిసరాల శుభ్రత-మనందరి బాధ్యత"అంటూ స్లోగన్ చేసి నాయకులు, స్థానిక ప్రజలు, మున్సిపల్ సిబ్బంది నెల్లూరు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని ఈ సందర్భంగా వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాయి శ్రీనివాస్, సానిటరీ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర

శతఘ్ని న్యూస్: పాయకరావుపేట, నక్కపల్లి మండలం, గొడిచెర్ల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ శ్రావణి సంధ్య, మండల జనసేన ఉపాధ్యక్షులు నల్లల రత్నాజి, వైసీపీ నాయకులు అల్లు రమణ, కూటమి నాయకులు పి.హెచ్.సి సిబ్బంది శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దీనివలన అంటువ్యాధుల భారిన పడకుండా కాపాడుకోవచ్చని తడిచెత్త, పొడిచెత్త, హానికరమైన చెత్త పరిష్కారంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతినెలా 3 వ శనివారం ఈ కార్యక్రమం పి.హెచ్.సిలో చేపడుతున్నాం అని తెలిపారు. మండల జనసేన ఉపాధ్యక్షులు నల్లల రత్నాజి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పర్యావరణం కాలుష్యము కాకుండా మొక్కలు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ శ్రావణి సంధ్య, జనసేన మండల ఉపాధ్యక్షులు నల్లల రత్నాజి, రమణ, శ్రీను, సుబ్బు, చరణ్, సురేష్, నాని మరియు కూటమి నాయకులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయండి: మనుబోలు శ్రీనివాసరావు



శతఘ్ని న్యూస్: ఏ.కొండూరు, ఈనెల 16వ తేదీ అనగా ఆదివారం సాయంత్రం 4 గంటలకు విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అధ్యక్షతన జరగనున్న జిల్లా జనసేన పార్టీ సమావేశాన్ని విజయవంతం చేయాలని తిరువూరు నియోజకవర్గ జనసైనికులకు నియోజకవర్గ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి తిరువూరు, ఏ కొండూరు, విసన్నపేట, గంపలగూడెం మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, మండల కార్యవర్గ సభ్యులు, సర్పంచ్ లు, తిరువూరు టౌన్ నాయకులు గ్రామ అధ్యక్షులు, క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న జనసైనికులు, వీర మహిళలు, అందరూ తప్పకుండా హాజరు కావాలని ఈ సమావేశానికి విశిష్ట అతిధులుగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు, ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ , ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, జనసేన పార్టీ శాసనసభ్యులు, జిల్లా కార్యవర్గ నాయకులు అందరూ హాజరుకానున్నారని, కావున నియోజకవర్గ ప్రతి గ్రామము నుంచి జనసైనికులందరం స్వచ్ఛందంగా తరలి వెళ్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసైనికులకు ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం రాష్ట్ర నాయకత్వం దిశానిర్దేశం చేయనున్నదని, అలానే జనసేన పార్టీ బలోపేతం కోసం తీసుకోవలసిన చర్యలు గురించి కూడా చర్చించనున్నట్లు శ్రీనివాసరావు తెలియజేశారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 16 ఫిబ్రవరి 2025







## భారీ ఎత్తున గ్రాడ్యుయేట్స్ తో ఓట్లు వేయించండి



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, ఉభయగోదావరి జిల్లాల్లో గ్రాడ్యుయేట్స్ తో భారీ ఎత్తున ఓట్లు వేయించే బాధ్యత కూటమి నాయకులు తీసుకోవాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెంలోని దొరల కళ్యాణమండపం వద్ద శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల మాదిరిగా కూటమి నాయకులందరూ సమిష్టిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాల్గొని కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల్లో పాల్గొనేందుకు గ్రాడ్యుయేట్స్ సుధీర ప్రాంతాల్లో ఉండేవారు రావడానికి ఇబ్బంది పడితే వారికి ఓటు వేసేందుకు సదుపాయాలు కల్పించేందుకు కూటమి నాయకులు సమన్వయం చేసుకోవాలని దానికి తాడేపల్లిగూడెం నియోజకవర్గం తరపున కూటమి నాయకులు కట్టుబడి పనిచేస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వం అరాచక పాలనతో విసిగి వేసారిన ఓటర్లు కూటమి ప్రభుత్వం రావాలని కిలోమీటర్లు నిలబడి మరి ఓటేసారన్నారు. అదేవిధంగా విద్యావంతులైన గ్రాడ్యుయేట్స్ కూటమి ప్రభుత్వ అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ విజయం కోసం ఓటేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ ఓటర్లు స్వచ్ఛందంగా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు ఓట్లు వేసే విధంగా స్వయంగా ఫోన్లు చేసి పిలిపించాలన్నారు. టిడిపి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కాంక్షించి పనిచేస్తుందని ఆ దిశగా విద్యావంతులకు కూడా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. రానున్న రోజుల్లో ఇటు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా విద్యావంతులకు అవకాశాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ వలవల బాబ్జి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గత వైసిపి పాలన అరాచకాలను రూపుమాగుతూ రాష్ట్ర అభివృద్ధి దిశగా ముందుకు దూసుకు వెళ్తున్నామని ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందరికీ అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొలిశెట్టి రాజేష్, వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, మైలవరపు రాజేంద్రప్రసాద్, మద్దాల మణికుమార్ టిడిపి నాయకులు పట్నాల రాంపండు, పరిమి రవికుమార్, కిలపర్తి వెంకట్రావు, గొర్రెల శ్రీధర్, పద్మనాభుని మురళి, గంధం సతీష్, బిజెపి నాయకులు దత్తు ప్రసాద్, నర్సే సోమేష్, వి సత్యనారాయణ, బూరే పృథ్వి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## 39వ డివిజన్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

శతఘ్ని న్యూస్: కాకినాడ, 39వ డివిజన్ నందు ఉభయ గోదావరి జిల్లా గ్రాడ్యుయేట్స్ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి తమ అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యతగా బ్యాలెట్ పేపర్ నందు మొదటివరుసలో వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించమని గ్రాడ్యుయేట్ ఓటర్లను గాంధీనగర్ పార్క్ సమీపంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జిల్లా కమిటీ ప్రతినిధులు, సిటీ కమిటీ ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులతో కలసి క్యాంపెయిన్ లో కాకినాడ జనసేన పార్టీ సీటీ అధ్యక్షులు రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ పాల్గొనడం జరిగింది.



## నాటి అక్రమాలకు శిక్ష అనుభవించాల్సిందే: పెంటేల బాలాజి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, తప్పులు మీద తప్పులు చేసి, రాష్ట్రాన్ని అంధకారంలో నెట్టిన వైసీపీ అధినేత జగన్ జగన్ నీతులు చెప్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాపాలు ఆ పార్టీ నేతలను నీడలా వెంటాడుతున్నాయని, మా నమ్మకం నువ్వే జగన్ అంటూ జగన్ ను నమ్మి వైసీపీ అండలో ఆ పార్టీ నేతలు చేసిన అరాచకాలు, అకృత్యాలు ఒక్కొక్కటి న్యాయస్థానాల ముందుకొస్తున్నాయని వివరించారు. చట్టబద్ధంగా జరిగే అరెస్టులను కూడా వక్రీకరిస్తున్నారు. బూతులు తిట్టడం, ఆడవారిని అగౌరవపరచడం, హత్యలు చేయడం, వాటిని డోర్ డెలివరీ చేసి బాధితులకు అందించడం, అలాగే వారి కన్నీటితో రాక్షస ఆనందం పొందడం, కంటికి కనిపించిన భూములను స్వాహా చెయ్యడం, చేతికి అందినంత దోచుకోవడం, దౌర్జన్యాలకు తెగబడడం, రౌడీ ఇజం తో రెచ్చిపోవడం ఇవన్ని ఐదేళ్లకాలంలో వైసీపీ పాలనలో నిత్యకృత్యాలుగా మారాయని బాలాజి గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ, జనసేన పార్టీల నేతలను, కార్యకర్తలను నిష్కారణంగా వేధించిన ఆ పార్టీ నాయకులపై నేడు చట్టబద్ధంగా జరిగే అరెస్టులను కూడా వక్రీకరించే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఇష్టారాజ్యంగా అక్రమాలు, ఆక్రమణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, కూటమి పాలనలో చట్టాలకు, న్యాయ వ్యవస్థకు గౌరవం ఉంటుందన్నారు. అధికారం కోల్పోయినంత మాత్రాన ఎవరు చేసిన నేరాలు, ఘోరాలు మాఫీకావని, చట్ట ప్రకారమే విచారణ జరిపించి చర్యలు తీసుకోవాల్సిందేనని చెప్పారు. ఇందులో భాగంగానే టీడీపీ కార్యాలయంపై దాడి కేసు, ఆ కేసులో సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులో వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేశారన్న విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. తప్పు చేసిన వారిని వెనుకేసుకు రావడం సరికాదని, తప్పు చేసిన వారు పార్టీలో ఏ స్థాయిలో ఉన్నా శిక్ష అనుభవించాలన్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను స్పూర్తిగా తీసుకోవాలని హితవు పలికారు.

## మాఘ శుద్ధ పౌర్ణమి జాతర మహోత్సవ వేడుకలలో పోలవరం ఎమ్మెల్యే

శతఘ్ని న్యూస్: పోలవరం, బుట్టాయిగూడెం మండలం, కామవరం గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే ఆదివాసీ సంప్రదాయ ఆదివాసీ పెద్దిరాజుల జాతరలో పోలవరం ఎమ్మెల్యే దంపతులు పాల్గొనడం జరిగింది. అమ్మవారి దర్శనం చేసుకొని, దీవెనలు పొంది, గిరిజన సంప్రదాయా రేల రేల.. కొమ్ము నృత్యంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వంలో ఆలయానికి సంబంధించిన ఏ అవసరం వచ్చినా మేము చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాం. అమ్మవారి కోరిక మేరకు సొంతంగా అయినా నేను ఎప్పుడూ ఏమి చెయ్యడానికయినా సిద్ధంగా ఉంటాను. మరలా వచ్చే కాలానికి మరింత అద్భుతంగా చేసేలా చేస్తానని అన్నారు. అనంతరం వెదురు వనంలో కొలువై ఉన్న కోయరాజులు, కొండరాజులు, కులదైవంకు అన్న సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజు, ఎన్.డి.ఏ కూటమి నాయకులు, కృష్ణ, రాజు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర



శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, టి.సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం ఆవరణలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర ఈ కార్యక్రమం హెడ్ మాస్టర్ జయన్న నేతృత్వంలో నిర్వహించిన సందర్భంగా రాజంపేట జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ కూటమి నేతలతో కలిసి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సమక్షంలో మైదానంలో పూడ్చిన మొక్కలు ప్రస్తుతం చెట్లుగా పెరగడంతో ఆ చెట్ల క్రింద పాదులను శుభ్రం చేస్తూ పచ్చి గడ్డి, చిత్తు కాగితాలు, పిచ్చి మొక్కలు లాంటివి తొలగిస్తూ శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీశ్, మండల ఆధక్షులు యస్ వి రమన్ గౌడ్, కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జి కె వెంకటరమరాజు, మాజీ ఎంపీటీసీ నంద్యాల రామయ్య, ఆచారి తదితర ఉమ్మడి పార్టీల నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 16 ఫిబ్రవరి 2025

# నరసాపురంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: నరసాపురం, కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి, పేరాబత్తుల రాజశేఖరం ను గెలిపించాలని కోరుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ప్రభుత్వ విప్ మరియు నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ నరసాపురం నియోజకవర్గ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శనివారం నరసాపురం సీతారామపురం సౌత్ మరియు నార్త్, రాజుగారి తోట, మొగల్తూరు మండలం ముత్యాలపల్లిలో పలుచోట్ల ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్స్ ని కలిసి, కరపత్రాలను పంపిణీ చేసి, మీ 1 వ ప్రాధాన్యత ఓటు పేరాబత్తుల రాజశేఖరంకు వేసి గెలిపించవలసిందిగా ఓటర్లను కోరి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జనసేన-టిడిపి-బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా కంప చెట్లను తొలగిస్తున్న బొబ్బేపల్లి



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి స్టేషన్ సర్వేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంకి సంబంధించి కోనేరు కంప చెట్లతో నిండిపోయింది దానిని జె.సి.బి ద్వారా శనివారం ఉంచే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. వందల సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి సర్వేపల్లి మూలస్థానేశ్వర స్వామి ఎంతో ప్రసిద్ధి తొమ్మిది రోజులు పాటు అంగరంగ వైభవంగా ఉత్సవాల జరిగే దేవస్థానం చుట్టుపక్కల గ్రామస్తులందరూ కూడా వచి స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకొని మొక్కులు తీర్చుకునేటువంటి శక్తివంతమైనటువంటి శివాలయం 50 ఎకరాలకు పైబడి భూమి నుండి శివాలయం అభివృద్ధి లేదు తెప్పోత్సవానికి వినియోగించే కోనేరు నీళ్లు కలుషితమైపోయి మురుగు నీరు కోనేరులో కలిసే విధంగా కాలువ ఉండడం చాలా బాధాకరం గతంలో ఇదే కోనేరులో నీళ్లు గ్రామస్తులు తాగడానికి బిందెలతో తీసుకు వెళ్లే తాగే వాళ్ళఽ నేడు కోనేరు పరిస్థితి అధ్వానంగా ఉంది. ఈ విషయం కొత్తగా వచ్చిన ఈవో మద్దెల మోహన్ కి తెలియజేయడం జరిగింది వెంటనే శనివారం మాతో కలిసి అక్కడికి రావడం కోనేరు పరిశీలించడం వెంటనే పని మొదలు పెట్టమని చెప్పడం నిజంగా చాలా ఆనందంగా ఉంది ధర్మ పరిరక్షణలో ఈవోల పాత్ర చాలా ప్రధానమైనది దేవాలయాల ఆస్తులు కాపాడడం తో పాటు దీప ధూప నైవేద్యాలతో పాటు దేవాలయాలని అభివృద్ధి చేయడం అందుకు సంబంధించినటువంటి పరిసరాలను కాపాడుకోవడం వాళ్ళ బాధ్యత అందులో భాగంగా ఎంతో శ్రద్ధగా ఎంతో భక్తిగా కోనేరును కావచ్చు దేవస్థానాన్ని కావచ్చు నా వంతు మీరు చేస్తానని చెప్పి మాట ఇవ్వడం చాలా ఇలాగే గ్రామస్తులందరం కూడా కలిసి గ్రామం లో ఉన్నటువంటి అనేక దేవాలయాల పరిరక్షణ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేపిచ్చేందుకు అడుగులు ముందుకు వేస్తాం అని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు పిన్నిశెట్టి మల్లికార్జున్, సందూరి శ్రీహరి, మణి, తెలుగుదేశం పార్టీ నాయకులు మీసాల సురేంద్ర, చిట్టిబోయిన సాయి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసరాల పంపిణీ

శతఘ్ని న్యూస్: అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం, బట్లపాలెం, నిరుపేద కుటుంబానికి చెందిన విప్పర్తి రాంబాబు ప్రమాదవశాత్తు కాలికి గాయమై, ఆపరేషన్ జరిగి ఇంటికి పరిమితమవటం వలన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మధుర జాన్ ద్వారా తెలుసుకున్న సూరపురెడ్డి సురేష్ సన్నవిల్లి గ్రామానికి చెందిన కోంద్రు సుబ్రహ్మణ్యం సహకారంతో రెండు వేల రూపాయల విలువైన నిత్యవసర వస్తువులు జనసేన నాయకులు గుమ్మళ్ళ తాతకాపు చేతుల మీదగా శనివారం ఇవ్వటం జరిగింది. దీనికి గాను బాధితులు, దాతకి ధన్యవాదాలు తెలియజేశారు.



## క్షేత్ర స్థాయిలో జనసేన పార్టీ బలోపేతం చేస్తాం: సామినేని ఉదయభాను

**జనసేన అధినేత డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు యువత ఆకర్షితులు అవుతున్నారు**

శతఘ్ని న్యూస్: విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామానికి చెందిన పటేల్ నగర్, సాయి నగర్ కి చెందిన వైసీపీ నేత సలాది మహేష్ ఆధ్వర్యంలో నేడు సుమారు 100 మంది యువకులు వైసీపీ పార్టీని వీడి జనసేన పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీ నాయకులు నూతనంగా చేరిన యువకులతో పార్టీ బలోపేతానికి పార్టీ సిద్ధాంతాలకి కట్టుబడి పనిచేసే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు ఉదయభాను మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో కూడా జనసేన పార్టీ బలోపేతం చెందుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న ప్రజా సమస్యలు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే పిఠాపురంలో జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్లీనరీ సమావేశాలు కూడా ఉంటాయని వెల్లడించారు. రూరల్ మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ డైరెక్టర్ మండలి రాజేష్, గన్నవరం జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్, విజయవాడ రూరల్ మండలం అధ్యక్షులు పొదిలి దుర్గారావు, ఎనికేపాడు జనసేన పార్టీ సీనియర్ నాయకులు టఒకశాల సుబ్బారావు, రత్నం నాగేశ్వరరావు, గన్నవరం జనసేన నాయకులు బండ్రెడ్డి రవి, జితేంద్ర, హరి, బాబు, మురళీ తదితరులు పాల్గొన్నారు.



## కల్లేపల్లి లక్ష్మికి శ్రద్ధాంజలి ఘటించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ కల్లేపల్లి ప్రభాత్ మాతృమూర్తి కల్లేపల్లి లక్ష్మి సంవత్సరికము సందర్భంగా జనసేన పార్టీ పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు (గాయత్రి వెంకటేశ్వరరావు) కల్లేపల్లి లక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి శ్రద్ధాంజలి, సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు (గాయత్రి వెంకటేశ్వరరావు), జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ కల్లేపల్లి ప్రభాత్, జనసేన పార్టీ కొవ్వూరు టౌన్ నాయకులు పోలిశెట్టి శివ మరియు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 16 ఫిబ్రవరి 2025







## 133వ వారం అన్నపానీయ సదుపాయం

శతఘ్ని న్యూస్: పిఠాపురం, జనసేన అధినేత & ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు కొణెదల పవన్ కళ్యాణ్ పిలుపు, ప్రజాసేవ స్ఫూర్తితో నాటి జిల్లా జనసేన అధ్యక్షులు & నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు కందుల దుర్గేష్ చేతులపై ప్రారంభోత్సవం చేయబడి తూర్పుగోదావరిజిల్లా జనసేన కార్యదర్శి & సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు & జనసేన నాయకులు పిఠాపురం నియోజకవర్గము జ్యోతుల శ్రీనివాసు నేటికి ఏర్పాటు చేస్తున్న శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయసదుపాయ కేంద్రం నందు ప్రతి శనివారం పిఠాపురం పశువుల సంత వద్ద రైతుల అన్నపానీయ సదుపాయమును కల్పించుచున్నారు. శనివారం ఉచిత అన్నపానీయ సదుపాయంను రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ హాస్పటల్ కి వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి 740 మందికి కల్పించారు. వడ్డన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లం కిషోర్, జ్యోతుల అజయ్, కీర్తి చిన్నా, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీను, నురుకర్తి చంద్రశేఖర్ తదితరులు ఇతర రైతులు ఆహారపానీయ వడ్డనలో పాల్గొని రైతులకు తమ సేవలను అందించించారు. శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రమునకు శ్రమశక్తి ద్వారా రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, పేషెంట్ లకు భోజన వసతి కల్పిస్తున్న మాతృసంస్థ అయిన సాయిప్రియ సేవాసమితికి 133వ వారం కూడా స్వచ్ఛందంగా ఉచితంగా సేవలు అందిస్తూన్న వారిని సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు & జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు చరవాణి ద్వారా అభినందించారు.

## జిల్లాలో ఇప్పటి వరకు బర్డ్ ఫ్లూ కేసులు నమోదు కాలేదు..!

**అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో పిల్లలకు కోడిగుడ్లను అందించడం తిరిగి ప్రారంభించండి.**

**పిల్లలకు బాగా ఉడికిన కోడిగుడ్లను గుడ్లను అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.**

**జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**

శతఘ్ని న్యూస్: అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇంతవరకు బర్డ్ ఫ్లూ కేసులు నమోదు అవ్వలేదని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శనివారం ఉదయం అమలాపురం కలెక్టరేట్లో బర్డ్ ఫ్లూ మీద కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్షించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 52 కమర్షియల్ పౌల్ట్రీ ఫార్మ్స్ లో 32 లక్షల కోళ్లు, బ్యాక్యార్డ్ పౌల్ట్రీలలో 24 లక్షల కోళ్లు ఉన్నాయని, వీటిలో ఇంతవరకు బర్డ్ ఫ్లూ లక్షణాలు కనిపించలేదని పశుసంవర్ధక శాఖ అధికారులు కలెక్టర్కు తెలిపారు. చుట్టు ప్రక్కల జిల్లాల్లో కూడా బర్డ్ ఫ్లూ కేసులు స్టెబిలైజ్ అయ్యాయని, జిల్లాలో 41 ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని అధికారులు కలెక్టర్కు వివరించారు. పౌల్ట్రీ యజమానులు బర్డ్ ఫ్లూ కేసులను ఏమైనా దాచి పెడుతున్నారా..? ఇతర రాష్ట్రాల నుంచి, చుట్టుపక్కల జిల్లాల నుంచి కోళ్లు జిల్లాలోకి సరఫరా అవుతున్నాయా అని అధికారులను కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇంతవరకు ఎటువంటి బర్డ్ ఫ్లూ కేసులు నమోదవనందున చుట్టుపక్కల జిల్లాలో కూడా కేసులు స్టెబిలైజ్ అవుతున్న నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో తిరిగి కోడిగుడ్లను పిల్లలకు అందించాలని ఆదేశించారు. కోడిగుడ్లను బాగా ఉడికించి మాత్రమే పిల్లలకు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గత కొన్ని రోజులుగా బర్డ్ ఫ్లూ కారణంగా జిల్లాలో 10 చెక్పోస్టులు ఏర్పాటు చేసి కోళ్లు, కోళ్ల ఉత్పత్తులను జిల్లాలోకి రావడంపై ఆంక్షలు విధించడం జరిగిందని, ప్రస్తుతం బర్డ్ ఫ్లూ కేసులు స్టెబిలైజ్ అయిన నేపథ్యంలో ఆరోగ్యవంతమైన కోళ్లను జిల్లాలోకి అనుమతించాలని అధికారులను ఆదేశించారు. కోడిగుడ్లు, మాంసం విక్రయదారుల మీద కూడా ఎటువంటి ఆంక్షలు విధించవద్దని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. మాంసం విక్రయదారులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ జిల్లాలో బర్డ్ ఫ్లూలు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయా రెడ్డి, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారికే లక్ష్మీనారాయణ, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా శ్రీశ్రీశ్రీ త్రిమూర్తి స్వరూప గురుదత్త స్వామి వారి విగ్రహ ప్రతిష్ట

శతఘ్ని న్యూస్: కూకట్పల్లి నియోజకవర్గం, భరత్ నగర్ కాలనీలోని శ్రీ హరిహర క్షేత్ర దేవస్థాన చైర్మన్ పి.నాగిరెడ్డి, నాగరాజు ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ త్రిమూర్తి స్వరూప గురు దత్తాత్రేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ గురు దత్తాత్రేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఎన్. నాగేంద్రబాబు, కొల్లా శంకర్, పండుగ సూర్య, పోలేబోయిన శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, రాము, సుదర్శన్, మురళీ, ప్రసాద్, కిరణ్, జనార్ధన్, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.








SRI TV శతఘ్ని న్యూస్ జనగళమే మా గళం